# న్యూజెర్సీ లో వైభవంగా జరిగిన సంగీత త్రిమూర్తుల ఆరాధనోత్సవాలు

అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో సోమర్సెట్ నగరం లోని ఆనంద్ మందిరం ఆడిటోరియం లో 2023 మార్చి12 వ తేదీన సంగీత త్రిమూర్తుల ఆరాధనోత్సవాలను తెలుగు కళా సమితి కార్యవర్గం వారు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం మరియు మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీమతి జ్యోతి కామరసు సాదరంగా ఆహ్వానించారు. కోవిడ్-19 సమస్యల కారణం గా మూడు సంవత్సరాల తర్వాత జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 400కు పైగా సంగీత రసజ్ఞులు ఉత్సాహంగా కదలకుండా కూర్చుని సభను జయప్రదం చేశారు.

ముందుగా ఈ కార్యక్రమాన్ని పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ గారి అధ్వర్యంలో గణపతి ఆరాధన, శ్రీ రామ పరివారం మరియు సంగీత త్రిమూర్తులుకు షోడశోపచార పూజలు చేసి ఆరంభించారు. తదుపరి త్రిమూర్తుల కీర్తనల గోష్టి గానం శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి రచన 'వాతపిగణపతింభజే ' తో ఆరంభించి శ్రీ త్యాగరాజ రచించిన కీర్తనల నుండి జగదానంద కారకా-నాట రాగము, కన కన రుచిరా-వరాళిరాగము, ఎందరో మహానుభావులు- శ్రీరాగములతో ముందుకు సాగించి, శ్రీ శ్యామశాస్త్రి రచించిన కామాక్షి స్వరజతితో ముగించారు. . న్యూజెర్సీ చెందిన బాలబాలికలతో, కళాకారులతో నిండిన వేదిక, వారు ఆలాపించిన గోష్టి గానం వీనుల విందుగా, కన్నుల పండుగగా రసజ్ఞులను సమ్మోహితులను చేసింది.

శ్రీ శ్యామశాస్త్రి గారి రచనలను శ్రీమతి రాధిక దేవరాజన్ గారి బృందం వయోలిన్ తో వాద్య కచేరి చేయగా, శ్రీమతి విజయ లలిత సుసర్ల గారి బృందంతో త్యాగరాజ గారి కృతుల గాత్ర కచేరి, చిరంజీవి అనిరుధ్ కోనేరు బృందంతో శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి రచనల గాత్ర కచేరి లతో ప్రాంగణం ప్రతిధ్వనించింది. శ్రీమతి సంధ్య ఆనంద్, కుమారి శ్వేతా నరసింహన్ వయోలిన్ సహకారం అందించగా, శ్రీ రాజా గోపాల్ సుందరేశ్వరన్, శ్రీ కీర్తి వెంకటరమణి మృదంగం సహకారం అందించారు. ఉదయం 9.00 గంటల నుండి రాత్రి 6.45 గంటల వరకు సంగీత, నాద స్వర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక కళాకారులు సుమారు 100 సంగీత త్రిమూర్తుల అపురూపకృతులు, కీర్తనలను శ్రావ్యంగా ఆలపించారు.. త్రిమూర్తుల రచనలను మొత్తం ఇరవై బృందములు మనోరంజకంగా ఆలాపించాయి. న్యూజెర్సీ లోని సంగీత కళాశాలలకు చెందిన సుమారు 200 మంది సంగీత కళాకారులు, ఔత్సాహిక కళాకారులు వచ్చి నాద స్వర, వేణు గాన, వీణా నాదం, గాత్ర కచేరీలతో ఆహూతులను ఎంతగానో అలరించారు. మరొక గొప్ప విశేషమే మనగా, అమెరికాలో పుట్టి పెరిగినవారు ఈ కార్యక్రమంలో పాల్గొని లయ మాధుర్యంగా ఆలాపించారు.

తెలుగు కళా సమితి నిర్వహించిన ఈ సంగీత త్రిమూర్తుల ఆరాధనోత్సవాలను హెల్ప్ ఫౌండేషన్, పోలేపల్లి ఫౌండేషన్ వారు సంయుక్తంగా స్పాన్సర్లు గా, భోగ్ రెస్టారెంటు వారు ఫుడ్ స్పాన్సర్స్ గా వ్యవహరించారు. ఈ సంస్థ ల ప్రతినిధులు శ్రీ పోలేపల్లి శంకర రావు గారు, శ్రీమతి సునీతా మాకం గారు మాట్లాడుతూ, తమకు కర్ణాటక సంగీతం అంటే ఎంతో అభిమానం, పంచ రత్న కృతులను ప్రతి ఒక్కరు నేర్చుకుని, రాబోవు తరాలకు అందించాలన్నారు. తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ మధు రాచకుళ్ళ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంగీత త్రిమూర్తుల శాస్త్రీయ సంగీతాన్ని అమెరికాలో

పుట్టి పెరిగిన పిల్లల్లో వ్యాపింపచేసి అజరామరం చేయటానికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని తెలియచేసారు. న్యూజెర్సీలో గత ముప్పది సంవత్సరములకు పైగా ఈ సంగీత త్రిమూర్తుల ఆరాధనోత్సవాలను విజయవంతంగా నిర్వహించినందుకు శ్రీమతి కొౌతా సీమంతిని మరియు శ్రీమతి ప్రభా రఘునాథ్ గార్లకు అభినందనలు తెలుపుతూ తెలుగు కళా సమితి కార్య వర్గం ప్రత్యేకంగా సత్కరించారు. తెలుగు కళా సమితి మెంబర్ షిప్ కార్యదర్శి శ్రీమతి జ్యోతి కామరసు, శ్రీమతి భానురేఖ బ్రహ్మసముద్రం మరియు శ్రీమతి జయా చిక్కా అందరు సంగీత కళాకారులను, అధ్యాపకులను, కార్యవర్గ సభ్యులను సమన్వయ పరిచి ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతముగా నిర్వహించి అందరి మన్ననలను పొందారు. ఈ కార్యక్రమానికి శ్రీ రఘు శంకరమంచి గారు, భోగ్ రెస్టారెంటు నుంచి శ్రీ శ్రీనివాస్ గంటా గారు, శ్రీ ఉపేంద్ర చివుకుల గారు, శ్రీ దాము గేదల గారు, శ్రీ పుండరీక గారు, శ్రీ శ్రీనాథ్ కోనంకి చౌదరి గారు, శ్రీమతి శివాని గారు, లక్ష్మి పాత్రుని గారు, శ్రీ ఓం మడూరి గారులు అతిధులుగా విచ్చేసి నారు.

కమ్యూనిటీ కార్యదర్శి వెంకట సత్య తాతా వెండర్ స్టాల్స్ వ్యవహారాలను పర్యవేక్షించారు. ఉపాధ్యక్షురాలు శ్రీమతి అనూరాధ దాసరి వాలంటీర్ల విషయాలను,ఉపాధ్యక్షురాలు శ్రీమతి బిందు యలమంచిలి మీడియా వ్యవహారాలను, కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం కార్యక్రమ నిర్వహణ వ్యవహారాలను పర్యవేక్షించారు. కోశాధికారి శ్రీ శ్రీనివాస్ చెరువు ఆడియో, బ్యానర్స్ మరియు కావలసిన వస్తువుల కొనుగోలు వ్యవహారాలను పర్యవేక్షించారు. ఐటి కార్యదర్శి శ్రీ నాగ మహేందర్ వెలిశాల మొత్తం భోజన ఏర్పాట్లు మరియు నిర్వహణ విషయాలను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఆర్థిక సహాయం చేసిన స్పాన్సర్లు హెల్ప్ ఫౌండేషన్, పోలేపల్లి ఫౌండేషన్ మరియు భోగ్ రెస్టారెంటు వారికి, ఈ సంక్రాంతి వేడుకలను చక్కగా చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ ఆనంద్ గారికి మరియు సుందర్ (మనటివి) గారికి, రుచికరమైన భోజనం అందించిన భోగ్ రెస్టారెంటు వారికి, ఇతర మీడియా మిత్రులకు తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేసింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కష్ట పడిన వాలంటీర్స్, శ్రీ ప్రభాకర్ కాటేపల్లి, శ్రీమతి శ్రీవిద్య మానికొండ , శ్రీ హర్ష గొల్ల, శ్రీమతి ప్రతిభ ఇసుకపల్లి, శ్రీ అన్నాజీ వడ్లమాని, శ్రీమతి శ్రావణి మల్లాది గారు, శ్రీమతి అర్పితా నూనె గారు, శ్రీ సుధాకర్ ధూళిపాళ్ళ గారు, శ్రీ రవి నారవ గారు, శ్రీ రవి మహీధర గారు, శ్రీమతి కాంతి పూసపాటి , శ్రీమతి లక్ష్మి చిత్ర సుంకు, శ్రీమతి సరితా వెల్లూర్, శ్రీమతి జలజ గొల్ల, శ్రీమతి ఉమా తురుమెళ్ళ, శ్రీమతి నాగమణి & వెంకట్ గ్రంధి దంపతులకు తదితరులకు తెలుగు కళా సమితి కార్యవర్గం ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియచేశారు. తదితర వారందరికీ కార్యదర్శి శ్రీ రవి కృష్ణ అన్నదానం పేరు పేరునా ధన్యవాదాలు చెపుతూ జనగణమన జాతీయ గీతంతో కార్యక్రమాన్ని ముగించారు.